అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 17 డిసెంబర్ 2024 పేజీలు : 04

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- బ్యాంకులు పరిశ్రమల నెలకొల్పనకు సహకరించాలి - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అధికారులు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

పెనుకొండ డిసెంబర్ 16 ప్రభాతవార్త

పరిశ్రమల అభివృద్ధికి పలు ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర సెర్ప్ , ఎం ఎస్ ఎంపీల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో జరిగిన సర్ప్ ,ఎంఎస్ఎంఈ శాఖల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సెర్ప్ ఎం ఎస్ ఎం ఈ ల అధికారులతో పాటు బ్యాంకర్లు డ్వాక్రా సంఘాల మహిళలు జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు ఏపీ ఐఐసి వంటి పలశాఖ అధికారులు ప్రతినెల సమన్వయంతో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు మహిళా పరిశ్రమ వేత్తలకు విరివిగా ముద్ర రుణాలు వంటి బ్యాంక్ రుణాలు పెద్ద ఎత్తున చెల్లించాలని రాష్ట్రంలో 1600 కోట్ల సబ్సిడీ నిధులను పారిశ్రామికవేత్తలకు అందించవలసి ఉందన్నారు సదరునిధులను బ్యాంకులకు విడతల వారీగా చెల్లించడం జరుగుతుందన్నారు బ్యాంకులో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రుణాలు ఇవ్వాలని తెలిపారు బ్యాంకులకు ఉన్న కఠిన తర నిబంధనలను సానుకూలంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. .. పరిశ్రమలు నెలకొల్పకపోతే వలసలే శరణ్యం నిరుద్యోగులు జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువకులను ఆదుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని సమావేశంలో పాల్గొన్న పలువురు పారిశ్రామికవేత్తలు నిరుద్యోగులు తెలిపారు., బ్యాంకులు సిబిల్ స్కోర్ క్రెడిట్ స్కోర్ స్యూరిటి అంటూ రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని వాటిని సరళ తరం చేయాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలో ఉపాధి లేకపోవడం వల్ల పెద్ద ఎత్తున యువత బెంగళూరు చెన్నై వంటి నగరాలకు వలసలు వెళుతున్నారన్నారు. విద్యావంతమైన యువతకు నైపుణ్యత కల్పించాలని కోరారు జిల్లాలో పెద్ద ఎత్తున పరిశ్రమంలో నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయన్నారు పరిశ్రమలు నెలకొల్పడానికి బ్యాంకు రుణాలతో ముడి పెట్టకుండా నేరుగా ప్రభుత్వం నిధులు అందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు సమావేశంలో మంత్రి సవిత పుట్టపర్తి మడకశిర ఎమ్మెల్యేలు పల్లె సిందూరి, ఎమ్మెస్ రాజు ఆర్డీవో ఆనంద్ కుమార్ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఉమా శంకర్ సెర్ప్ ఎం ఎస్ఎం ఈ అధికారులు బ్యాంక్ అధికారులు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

బూదిలి వైసిపి ఎంపిటిసి మంజునాథ్ టిడిపిలో చేరిక

-మంజునాథ్‌కు కండువా వేసి ఆహ్వానించిన మంత్రి సవితమ్మ

మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన ఎంపిటిసి

గోరంట్ల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని వైసిపికి చెందిన బూదిలి ఎంపిటిసి మంజునాథ్‌గౌడ్ ఆ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పెనుకొండ పట్టణంలోని మంత్రి సవిత్రమ్మ కార్యాలయంలో బూదిలి పంచాయతీ నాయకులు, మండల కన్వీనర్ సోమశేఖర్ సమక్షంలో ఎంపిటిసి మంజునాథ్ టిడిపిలో చేరారు. బిసిల అభ్యున్నతికి పాటుపడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని పార్టీ విధానాలు నచ్చి టిడిపిలో చేరినట్లు మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వడిగేపల్లి సర్పంచు నరసింహమూర్తి, రామన్నపల్లి శంకర్‌రెడ్డి, ఈడగ రవి, రాఘవేంద్ర, గంధం బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అంటేనే అభివృద్ధి బ్రాండ్

- మీరు అయిదేళ్లలో చేయని అభివృద్ధి కేవలం 5 నెలల్లోచేశాం - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనం చేశారు - మంత్రి సవిత

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు పారిశ్రామికవేత్తలు

పెనుకొండ డిసెంబర్ 16 ప్రభాతవార్త

జగన్ పాలన అంతా అప్పులమయమేనని, అయిదేళ్లలో వైసీపీ చేయని అభివృద్ధి మేం కేవలం 5 నెలల కాలంలోనే చేసి చూపించామని, చంద్రబాబు అంటేనే బ్రాండ్ అని, ఇందుకు రాష్ట్రానికి తరలొస్తున్న వేల కోట్ల రూపాయల పెట్టుబడులే నిదర్శమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారము పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సెర్ప్, ఎం ఎస్ ఎం ఈ సమీక్షసమావేశంలో ఆయన మాట్లాడారు. తాము 5 నెలల కాలంలో చేసిన అభివృద్ధి చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. గడిచిన 5 ఏళ్లలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందన్నారు. ఆయన అన్నారు. రాష్ట్రాభి వృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో స్వయం ఉపాధి రుణాలు అందజేసి ఎంఎస్ఎంఈలు, యూనిట్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపార వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. జగన్ అయిదేళ్ల పాలన అంతా అప్పులమయమేన ని,సంక్షేమానికి కూడా ప్రాధాన్యమిస్తూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. అవ్వ తాతలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేల కు పెన్షన్లు పెంచామ న్నారు. ఉచిత ఇసుకతో మహిళలకు మూడుగ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు. ..చంద్రబాబు అంటేనే బ్రాండ్‌రాయలసీమను పరిశ్రమల హబ్ ను రూపొందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు అంటనే ఓ బ్రాండ్ అని...ఆయన పరిపాలన దక్షత చూసి ఎందరో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారని తెలిపారు. పెనుకొండలో ఏర్పాటు చేసి కియా పరిశ్రమ వేలాది మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. త్వరలో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసి మరింత ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎంతో రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వచ్చారని మంత్రి సవిత కొనియాడారు. సీఎం చంద్రబాబు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎఈ యూనిట్లు నెలకొల్పి, యువతకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అవసరాలకనుగుణంగా ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు యువతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా వ్యాపారాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ ప్రాంత యువతకు, మహిళలకు మేలు చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఉన్నారన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ తెలుగుదేశం నాయకులు వెంకటరాముడు త్రివేంద్ర రామలింగ శ్రీనివాసులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

ఉపాధిహామీలో అక్రమాలపై రాయంపల్లి, బూదగవిలో విచారణ..!

- పత్రికల్లో కథనాలు, పిటీషన్లపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన డ్వామా ఏపీడీల బృందం

- విదేశాల్లో ఉన్నవారు, చనిపోయినవారు కూడా ఉపాధి కూలీలేనని విచారణ వెల్లడి

- సమగ్ర వివరాలతో విచారణ నివేదికను పీడీకు అందిస్తామన్న విచారణ బృందం అధికారి

రాయంపల్లి గ్రామంలో బోగస్ కూలీలపై విచారణ చేస్తున్న డ్వామా ఏపీడీలు సుధాకర్‌రెడ్డి, శైలజ బృందం, బోగస్ జాబ్ కార్డులను పరిశీలిస్తున్న విచారణ బృందం

సచివాలయంలో జాబితాలను పరిశీలిస్తున్న బృందం

ఉరవకొండ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

గత 2023-24 ఆర్థిక సంవత్సరంతోపాటు ఇప్పటివరకు జరిగిన ఉపాధిహామీ పథకం పనుల్లో బోగస్ కూలీలు, బోగస్ మస్టర్లు, చేయని పనులకు బిల్లులు చేయడం లాంటి అక్రమాలపై ఉరవకొండ మండల పరిధిలోని రాయంపల్లి, బూదగవి గ్రామాల్లో సోమవారం ప్రత్యేక బృందం విచారణ చేపట్టింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అనంతపురం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి నేతృత్వంలో ఉరవకొండ క్లస్టర్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ, ఎంపీడీఓ రవిప్రసాద్ సిబ్బంది ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి మీకు జాబ్ కార్డు ఉందా, మీరు ఉపాధి పనులకు వెళుతున్నారా, మీ ఇంట్లో ఎంత మందికి జాబ్ కార్డులు ఉన్నాయి అన్న విషయాలపైనే కాకుండా ఫారమ్‌పాండ్లు, ఇతరత్రా పనులను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించగా విస్తుపోయే నిజాలు వారి ముందుకొచ్చాయి. ఎక్కడో అమెరికాలో ఉంటున్న వారు, రెండేళ్ల క్రితం చనిపోయినవారు, 75 సంవత్సరాలు వయసుగల ముసలివారు కూడా ఉపాధి హామీ పనులు చేసినట్లు బోగస్ పేర్లతో బోగస్ మస్టర్లువేసి వేలు, లక్షలాది రూపాయలు దోపిడి చేసినట్లు తేటతెల్లమైంది. ఈ సందర్భంగా విచారణ బృందానికి నేతృత్వం వహించిన డ్వామా అనంతపురం ఏపీడీ సుధాకర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ పత్రికల్లో వచ్చిన వార్తలు, పీటీషన్లపై డ్వామా పీడీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామన్నారు. నెరమెట్ల గ్రామంలో 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పనులకు 21,19,667 రూపాయలు ఖర్చు పెట్టగా అందులో కూలీలకు 21,10,567 రూపాయలు, మెటీరియల్‌కు 9,100 రూపాయలు ఖర్చు అయిందన్నారు. బూదగవి గ్రామంలో 51,52,316 రూపాయలు ఖర్చు చేయగా కూలీలకు 45,21,560 రూపాయలు, మెటీరియల్‌కు 6,30,756 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో బోగస్ కూలీలతోపాటు జరుగని ఫారమ్‌పాండ్లకు లక్షలాది రూపాయలు బిల్లులు చేసుకున్నట్లు సమాచారం ఉందన్నారు. సమగ్ర విచారణ నివేదికను ద్వారా పీడీకు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విచారణ బృందంలోని జీఎస్ఐ ఎక్స్‌పర్ట్ (ఈసీ) మురళి, వాటర్ షెడ్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈశ్వరయ్య, స్థానిక ఏపీఓ విమల, పంచాయతీ కార్యదర్శి మహేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చర్యలు తీసుకుంటారో..ముడుపులు తీసుకుని వదిలేస్తారో..?

- కల్తీ కల్లు విక్రయాలపై విజిలెన్స్ దాడులు - కల్లు నాణ్యతను పరిశీలించిన ఎక్సైజ్ అధికారులు - ప్రభాతవార్తకు స్పందించిన అధికారులు

కల్లు శాంపిల్స్ భద్రపరుస్తున్న విజిలెన్స్ అధికారులు , కల్లు శాంపిల్స్‌ను పరిశీలిస్తున్న ఎక్సైజ్ సిఐ

వార్త ప్రభావం

లేపాక్షి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ప్రతి చోట అనుమతి లేని అక్రమ కల్లు విక్రయాలు, కల్తీ కల్లు నిర్వహణపై ప్రభాతవార్తలో ఆదివారం ప్రచురితమైన "కల్లు ముసుగులో కల్తీ కల్లు దందా" అనే శీర్షికకు సంబంధిత జిల్లా యంత్రాంగం స్పందించి స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో మండలంలో సోమవారం మధ్యాహ్నం విజిలెన్స్ అధికారులతో పాటు ఎక్సైజ్ అధికారులు కల్తీ కల్లు దుకాణాల పై దాడులు నిర్వహించారు. నిర్వాహకులపై చర్యలు తీసుకుంటారో ముడుపులు తీసుకుని వదిలేస్తారో ? అని లేపాక్షిలో పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది. లేపాక్షి పరిసర ప్రాంతాల్లో వున్న కల్తీ కల్లు దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు వివరాలపై ఆరా తీయగా ఎక్సైజ్ శాఖ అధికా రులు కల్తీకల్లు విక్రయ యాజమాన్యం సమక్షంలో వారు చెప్పిన విధంగా ఫోటోలకు ఫోజులు ఇస్తూ కల్లు నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఎలాంటి దుకాణాలను సీజ్ చేయడం కాని, లేదా యజమానులపై చర్యలకు ఆదేశించడం జరగలేదు. ఒక లేపాక్షిలోనే కాక మండలంలోని కర్ణాటక సరిహద్దులు, తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న కల్లు క్రయ విక్రయాలను పరిశీలించడం జరిగింది. అయితే గతంలో ఎన్నో మార్లు దాడులు చేసినా అక్కడ పనిచేసే కూలీలపై కేసులు పెట్టారే గాని కల్లు దుకాణదారులపై ఎలాంటి చర్యలు తీసు కోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దందా ముసుగులో జరుగుతున్న ఈ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే కల్తీ కల్లు తాగే పేదల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం వుంది. సేకరించిన శాంపిల్స్ క్షుణ్ణంగా పరిశీలించి నిర్వాహ కులపై చర్యలు తీసుకుంటారో చట్టాన్ని చుట్టం చేసి వదిలేస్తా రో లేక చర్యలు తీసుకుని చట్టాన్ని కాపాడుతారో వేచి చూడాల్సి వుంది.

కల్తీ కల్లు అని తేలితే కఠిన చర్యలు : మండల వ్యాప్తంగా ఎక్కడైనా కల్తీ కల్లు క్రయ విక్రయాలు నిర్వహిస్తే దుకాణ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని హిందూపురం ఎక్సైజ్ సిఐ లక్ష్మీదుర్గయ్య హెచ్చరించారు. దుకాణాలపై దాడులు చేసి కల్లు నాణ్యతను పరిశీలించడం జరిగిందన్నారు. అయితే ఇందులో కల్తీ కల్లు వుందని తేలితే చర్యలు తప్పవన్నారు.

అంకితభావంతో.. అంచెలంచెలుగా

- జూనియర్ అసిస్టెంట్ నుంచి డీఈఓ స్థాయికి - ఇదీ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు విజయ ప్రస్థానం

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు విజయ

ఇటీవల కెఎస్ఆర్ హైస్కూల్ తనిఖీ చేసినప్పుడు విద్యార్థినులకు భోజనం వడ్డిస్తున్న డీఈవో ఎం.ప్రసాద్ బాబు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తన లక్ష్యం వేరు..అయితే ఊహించని పరిణామాలతో లక్ష్యం చెదిరింది. అయితేనేం డీలా పడలేదు. వచ్చిన అవకాశాన్ని తనకు అనుకూలంగా మలచుకు న్నారు. అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగారు. తన కెరీర్‌లో ఇప్పటి వరకు ఎటువంటి రిమార్కు లేకుండా సాఫీగా సాగిపోతున్నారు. ఆయనెవరోకాదు జిల్లావిద్యాశాఖ అధికారి (డీఈఓ) ఎం.ప్రసాద్‌బాబు. ఆయన డీఈఓగా బాధ్యతలు చేపట్టి నేటితో 50 రోజులు పూర్తవుతుంది. ఈ సందర్భ ంగా ఎం.ప్రసాద్‌బాబు ఉద్యోగ ప్రస్థానం ఎలా మొదలై విజయవంతంగా సాగుతూ వస్తోందో వార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే...

కుటుంబ నేపథ్యం : మా స్వస్థలం కడప. అమ్మ భారతి గృహిణి. నాన్న గోపాలకృష్ణమూర్తి టీచర్. నలుగురు సంతానంలో నేను పెద్దవాడిని. ఇద్దరు తమ్ముళ్లు, ఒక సోదరి ఉన్నారు. తమ్ముళ్లు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే.

వైవాహిక జీవితం : నాది పెద్దలు కుదిర్చిన వివాహం. నా భార్య గృహిణి. మాకు ఒకకొడుకు, ఒక కూతురు సంతానం. కూతురు విప్రోలో సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్. కుమారుడు బీటెక్ థర్డియర్ చదువుతున్నాడు.

ప్రభుత్వ పాఠశాలలు-కళాశాలల్లోనే విద్యాభ్యాసం :

నా విద్యాభ్యాసమంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే సాగింది. బద్వేలు ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి, రాజంపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాల-జూనియర్ కళాశాలలో ఆరు నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుకున్నా. డాక్టర్ కావాలనేది నా కోరిక. ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించాను. ఎంబీబీఎస్ చేస్తున్న సమయం 1986లోనాన్న చనిపోవడంతో కోర్సు ఆపేయాల్సి వచ్చింది.

ఉద్యోగ ప్రస్థానం ఇలా : నాన్న మరణం మా కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచింది. ఇంటికి పెద్ద కొడుకు కావడంతో కుటుంబ బాధ్యలు నా భుజస్కంధాలపై పడింది. కారుణ్య నియామకంకింద 1987లో జూనియర్ అసిస్టెంట్‌గా రాయచోటి డైట్ కళాశాలలో ఉద్యోగం వచ్చింది. డాక్టర్ కల ఆగిపోవడంతో.. ఉన్న ఉద్యోగంలోనే ఉన్నత స్థానానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నాను. అందుకని రాయచోటి ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ, కడపలోని పుష్పగిరి కాలేజ్‌ఆఫ్‌ఎడ్యుకేషన్‌లో బీఈడీచేశాను. అనంతరం 1992లో కడపడీఈఓ కార్యాలయానికి బదిలీఅయ్యాను. 2001లో అక్కడే సీనియర్‌అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. 2013లో సూపరింటెండెంట్‌గా పదోన్నతిపై అనంతపురం జిల్లావిద్యాశాఖ కార్యాలయానికి బదిలీ అయ్యాను. 2017 ఏప్రిల్ వరకు పని చేసి తిరిగి కడపకు బదిలీపై వచ్చాను. 2021 మేలో ఏడీగా పదోన్నతి వచ్చింది. 2022లో జిల్లాల పునర్విభజనలో భాగంగా రాయచోటి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి నన్ను కేటాయించారు. 27.10.2024న అనంతపురం డీఈఓగా బాధ్యతలు స్వీకరించాను. విద్యాశాఖలో ఏ అంశంపైనైనా సమగ్ర అవగాహన కలిగి ఉండడంతో విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాను. జీఓలు కానీ.. కోర్టు కేసులు కానీ ఏవైనా సరే ఇతరులకు సలహాలు, సూచనలు ఇస్తుంటాను.

విద్యార్థులకు సందేశం : విద్యార్థి దశలోనే లక్ష్యం ఎంచుకుని.. దాన్ని సాధించేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలి. జీవితంలో ఉన్నతస్థానాలకు చేరుకోవాలంటే చదువే ముఖ్యం. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే లక్ష్యాన్ని చేరుకోగలం. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలి.

పనితీరుకు గుర్తింపు తెచ్చిన అవార్డులు :

నేను పడ్డ శ్రమ వృథా కాలేదు. అంకిత భావంతో పనిచేస్తూ అందరిచేత మన్ననలు అందుకున్న నాకు పలు అవార్డులు వరించాయి. 1998లో జూనియర్ అసిస్టెంట్‌గా, 2004, 2008 సంవత్సరాల్లో సీనియర్ అసిస్టెంట్‌గా, 2014లో అనంతపురంలో సూపరింటెండెంట్‌గా ఉత్తమ అవార్డులు అందుకున్నాను. అవార్డులు నా బాధ్యతను మరింత పెంచాయి. తన మూడున్నర దశాబ్దాల సర్వీసులో ఇప్పటి వరకు ఎలాంటి ఆరోపణలు, మెమోలు, షోకాజ్ నోటీసులు తీసుకోకుండా నిబద్ధతతో పనిచేశాను. మరో ఆరేళ్ల సర్వీసు ఉంది. అందరి సహకారంతో చివరిదాకా ఇదే విధంగానే పనిచేస్తాను. డీఈఓ హోదాలో జిల్లాలో అనేక పాఠశాలలను తనిఖీ చేసి, విద్యాప్రమాణాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నాను. ప్రభుత్వ విద్యా పథకాలను సక్రమంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాను.

పదో తరగతిలో మెరుగైన ఉత్తీర్ణతే లక్ష్యం :

ప్రస్తుత విద్యాసంవత్సరంలోపదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత శాతం లక్ష్యం సాధించాలని లక్ష్యం పెట్టుకున్నాను. గత ఏడాది 81 శాతంతో జిల్లా 24వ స్థానంలో నిలిచింది. ఈసారి ఉత్తీర్ణత వంద శాతానికి తీసుకొచ్చేలా విద్యాశాఖ కమిషనర్, కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుంచి మార్చి 15 వరకు వంద రోజుల ప్రణాళిక రూపొందించాం. ఈ ప్రణాళిక అమలు తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం.

02ATP27_02ATP27.qxd 16-12-2024 PM 10:36 Page 1

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు అంశంపై శిక్షణ కార్యక్రమాలు

కుందుర్పి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

శిక్షణ కార్యక్రమానికి హాజరైన సర్పంచులు, మండల స్థాయి అధికారులు తదితరులు

పంచాయితీ రాజ్ కమిషన్, జిల్లా కలెక్టర్ అనంతపురం వారి ఆదేశాల మేరకు సర్పంచులు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది అందరికీ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు (ఎల్ఎస్‌డిజి) అనే అంశంపై కుందుర్పి మండల పరిషత్ కార ఆయలయంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమంను 16, 17 డిసెంబర్ 2024 తేదీలలో నిర్వహించారు. ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు సమిష్టిగా అన్ని శాఖలకు సంబంధించి అధికారులు సహకరించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా చర్యలు తీసుకోవాల్సిందిగా శిక్షణ కార్యక్రమంలో తెలియజేశ్శారు. ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గ్రామ పంచాయితీ డెవపల్‌మెంట్ ప్రణాళికలో భాగస్వామ్యం చ ఏయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంనకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మి శంకర్, ఇన్‌చార్జ్ విస్తరణాధికారి రామాంజినేయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ ధరమ్ సింగ్, ఇతర పంచాయితీ కార్యదర్శిలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో దళితులకు స్మశాన వాటికలు కరువు

శెట్టూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పిఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ సూచనల మేరకు మంగళవారం శెట్టూరు మండల తహశీల్దారు కార్యాలయంలో జరుగు స్పందన కార్యక్రామనికి ఎమ్మార్పిఎస్ మ ండల కమిటీ, తాలూకా జిల్లా కమిటీ సభ్యులు హాజరై శెట్టూరు మండలంలో మాదిగలు నివశిస్తున్న గ్రామాల్లో మాదిగల కొరకు ప్రత్యేకంగా స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని తహశీల్దారుని కోరారు. అందులో భాగంగా శెట్టూరు మండల కేంద్రంలో స్త్రీ శక్తి భవన్, పశువుల వైద్యశాల ప్రభుత్వ కార్యాలయాలు ముందు జాతీయ జెండాను ఎగురవేయడానికి జండా కట్ట నిర్మించాలని తహశీల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు కనుకూరు ఎన్ఆర్.శివ తాలూకా ప్రధాన కార్యదర్శి యాటకల్లు రామమూర్తి, శెట్టూరు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి మాదిగ, మండల అధికార ప్రతినిధి నుంపల్లి బాబు, మండల ఉపాధ్యక్షులు బసంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

కుందుర్పి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

సక్ష్యం దివ్యాంగ సేవ సంస్థ ఆధ్వర్యంలో కుందుర్పి మండలంలో కుందుర్పి మండల తహశీల్దార్ ఎస్‌పి.శ్రీనివాసులు, ఎస్ఐ నగేష్, మండల ఎంఈఓ తిప్పేస్వామి చేతులు మీదుగా చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిరాశ్రయులు దివ్యాంగులను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ.. ఇలాంటి వారికి సేవ చేయడం ఆ భఘవంతుడు మనకిచ్చిన గొప్ప అదృష్టమని నిజంగా సక్ష్యం దివ్యాంగ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంఈఓ తిప్పేస్వామి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమంలో మమల్ని భాగస్వాములు చేయాలని సక్ష్యం సంస్థ నిర్వాహకులకు తెలియజేశారు. ఎస్ఐ నాగేష్ సామాజిక సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, తన వంతుగా, దివ్యాంగుడైనా రామాంజినేయలు, దివ్యాంగులైన ఉమాదేవికి దుప్పట్లతోపాటు ఒక్కొక్కరికి 500 చెప్పున 1000 రూపాయలు సహాయం అందించడం జరిగింది. ఎస్ఐకి సక్ష్యం దివ్యాంగ సేవా సంస్థ తరుపున నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ అక్కులన్న, టిడిపి నాయకులు ఎర్రగుంట ఆనంద్, సక్ష్యం దివ్యాంగ సేవా నిర్వాహకులు సజ్జల వెంకటేష్‌లు, మర్రిస్వామి, లక్ష్మి, ఈరన్న భీమరావ్ మొదలైన వారు పాల్గొన్నారు.

గురుకులపాఠశాలలో బాలికలకు వైద్య పరీక్షలు

బ్రహ్మసముద్రం డిసెంబర్ 17 ప్రభాతవార్త

బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించినందున డాక్టర్ రాజేశ్ కుమార్

రాష్ట్రీయ బాల స్వాస్త కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగతశుభ్రత పాటించాలని, ప్రతి రోజూ స్నానం చేయడం, వారానికి ఒకసారి స్ట్రాంగ్ కత్తిరించుకోవడం, భోజనానికి ముందు చేతులు శుభ్రపరచుకోవడం లాంటి మంచి అలవాట్లు అలవరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 60 మంది బాలికలకు ఎత్తు,బరువు, హెచ్‌బీ రక్తపరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్లు మేరీ,రామలక్ష్మి,ఏయన్ఎం నాగమణి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

యల్ యస్ డి జి యస్.పై శిక్షణా తరగతులు

బ్రాహ్మసముద్రము డిసెంబర్ 16 ప్రభాతవార్త

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపిడిఓ నందకిషోర్

మండల పరిషత్ కార్యాలయం నందు ఎల్ యస్ డి జి యస్ కార్యక్రమం లో బ్రాగంగా సంబంధిత అధికారులకు సర్పంచులకు శిక్షణా కార్య క్రమం రెండవ బ్యాచ్ కుశిక్షణ ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా ఎంపిడిఓ ప్రసంగిస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కార్యక్రమం ను అధికారులందరూ సమిస్టిగా కృషిచేసి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్య క్రమానికి మండల అధికారులు. పంచాయతీ కార్యదర్శిలు వెల్ఫేర్ అసిస్టెంట్లు. ఐసిడియస్ సూపర్ వైజర్‌లు హాజరయ్యారు.

నేడు కసాపురం ఆంజనేయస్వామి ఆలయం హుండీ లెక్కింపు

గుంతకల్లు, డిసెంబర్ 16 పభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ వాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిసి కెమెరాల నిఘాలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఇఒ తెలిపారు.

సమన్వయంతో అభివృద్ధి పనులు చేయండి

-ఎమ్మెల్యే కార్యదర్శి శ్రీనివాసరావు

సమీక్ష చేస్తున్న దృశ్యం

హిందూపురం డిసెంబర్ 16 ప్రభాతవార్త

స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ సచివాలయం ఉద్యోగులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు సూచించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో హిందూపురం, లేపాక్షి మండలాల సమీక్ష లు నిర్వహించారు. పంచాయతీ వారీగా సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు పై చర్చించారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ ఆశ్వర్థరెడ్డి, అరుణాచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

కళ్యాణదుర్గం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

శ్రీ చౌడేశ్వరి దేవి తొగట వీర క్షత్రియ కళ్యాణ భవన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను విడుదల చేస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి తొగట వీర క్షత్రియ కళ్యాణ భవన్, తొగట వీర క్షత్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనంతపురం కళ్యాణ భవన్ కార్యవర్గ ప్రతినిధులు మూలం చంద్రప్ప, చింత వెంకటేశులు, చిదంబరయ్య తదితరులు ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ వంశోద్భవులు ఐకమత్యంగా ముందుకు సాగాలని, సమస్యలను పరిష్కరించుకోవడంలో సంఘటితంగా కలసి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు శివ, ఖండే లింగ ప్రసాద్, హరినాథ్, గన్నె పురుషోత్తం పాల్గొన్నారు.

45 రోజులుగా మృత్యువుతో పోరాడి చిన్నారి మృతి

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మృతి చెందిన చిన్నారి లిఖిత

కళ్యాణదుర్గం పట్టణానికి చిన్నారి లిఖిత(08) డెంగ్యూ జ్వరం, మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచిన సంఘటన కళ్యాణదుర్గంలో చోటు చేసుకుంది. గత 45రోజులుగా బెంగళూరులో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లిఖిత చికిత్స కోసం సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే సురేంద్రబాబు రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించారన్నారు. పలువురు దాతలు ముందుకొచ్చి వేలాది రూపాయలు సహాయం అందించినా లిఖిత మరణించడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వందేళ్ల పండుగను విజయవంతం చేయాలి

గుంతకల్లు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రస్వామి

బ్రాంత్ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 26న నిర్వహించనున్న వందేళ్ల పండుగను విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పార్టీ శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వందేళ్ల కాలంలో సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. నిరుపేదలు, కార్మికులు, కర్షకుల పక్షాల నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గం సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు గోపి, ఏఐయుటిసి మండల అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, ఈశ్వరయ్య, నాయకులు శ్రీనివాస్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

గుత్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో సోమవారం మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం ధనుర్మాస పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఆరుద్రనక్షత్రం సందర్భంగా మహా రుద్రాభిషేకము శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి వారిచే విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీలక్ష్మీఅష్టోత్తర నామావళి, నారాయణస్తోత్రం పారాయణం నిర్వహించారు. అదేవిధంగా చర్చి రోడ్డులో వున్న శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో ధర్మకర్తలు విజయభాస్కర్‌చౌదరి, శివకుమార్‌చౌదరి, కసాపురం దేవస్థానం మాజీ సభ్యుడు మల్లికార్జున ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక ఆధార్ నమోదును సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదీ నుండి ఈ నెల 20వ తేదీ వరకు పట్టణంలోని కోట వీధిలో ఉన్న 13వ వార్డు సచివాలయం మరియు బళ్లారి రోడ్డులో ఉన్న 16వ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్‌కార్డు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషన్ దివాకర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని 0 సంవత్సరాల నుండి 5సంవత్సరాల పైబడిన వారికి కొత్త ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేషన్, మొబైల్ నెంబర్ లింక్, మార్పులు, చేర్పులు మరియు 60సంవత్సరాల పైబడి వారికి బయోమెట్రిక్ అప్డేషన్ చేస్తారన్నారు. అలాగే 2011 నుండి 2016వరకు ఎటువంటి ధ్రువ పత్రములు లేక ఆధార్ ఎన్రోల్మెంట్ చేసుకున్న వారు ఖచ్చితంగా ధ్రువపత్రాలను సమర్పించి అప్డేట్ చేసుకొనడానికి తదితర వాటికి అధికారులు అవకాశం కల్పించారన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా వీరభద్రస్వామి కార్తీక మహోత్సవం

కార్తీక మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ

గుమ్మఘట్ట, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

మండల పరిధిలోని తాళ్ళకెర గ్రామంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం స్వామివారి కార్తీక మహోత్సవాన్ని ఆలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి, తీర్థ ప్రసాదం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఉన్న స్వామివారిని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న, మండల నాయకులు, కార్యకర్తలు, చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హిమోఫిలియో వ్యాధి మందులు అందించండి

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బాధితులు.

అనంతపురం మరియు హిందూపురం జిల్లా నందు హిమోఫిలియో వ్యాధి బాధితులు దాదాపు 200మంది దాకా ఉన్నామని, ఈ వ్యాధి అనేది నిరంతర రక్తస్రావంతో కూడుకొన్న వ్యాధి అని, దీనికి శాశ్వత నివారణ లేదని కేవలం తాత్కాలిక ఉపసమనం మాత్రమేనన్నారు. కావున ఈ వ్యాధి మందులను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోందని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మందులు కొరత ఉందని, ఎక్కడా మందులు సరఫరా కావడం లేదని వెంటనే ఈ వ్యాధికి సంబంధించిన మందులను అందించాలని హిమోఫిలియో బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వ్యాధికి సంబంధించిన మందులను పంపిణీ చేయాలని తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈ వ్యాధి బారిన పడ్డావారికి ఏ చిన్నపాటి గాయం అయినా నిరంతర రక్త స్రావం అవుతూనే ఉంటుందన్నారు. అంతర్గతంగా కూడా రక్తస్రావం అవుతూనే ఉంటుందని, ఈ రక్తస్రావాన్ని ఆపాలి అంటే అందుకు తగ్గ మందులు తక్షణమే ఇవ్వాలన్నారు. ఫ్యాక్టర్ 7,8,9అనబడే ఇంజెక్షన్స్ వెంటనే ఇవ్వాలని, శాశ్వత అంగ వైఖల్యం లేదా ప్రాణాలకే ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఈ వ్యాధిన పడ్డవారు దాదాపు 200పైగా ఉన్నారన్నారు. అందులో ఫ్యాక్టర్ 7 వారు 10 మంది, ఫ్యాక్టర్ 8 వారు, ఫ్యాక్టర్ 9చెందిన వారు 50మంది దాకా ఉన్నారన్నారు. బటయ ఈ మందులు కొనాలంటే ఫ్యాక్టర్ 7ఒక ఇంజెక్షన్ ధర రూ.50వేలకు పైమాటేనన్నారు. కావున తక్షణమే ఈ మందులను సమకూర్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, హిమోఫిలియో వ్యాధి గ్రస్థులు తదితరులు పాల్గొన్నారు.

శివలింగానికి వెండి తొడుగు వితరణ

కణేకల్లు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

వెండి తొడుగు వితరణ చేస్తున్న భక్తులు.

కణేకల్లు పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు శివలింగానికి వెండి తొడుగును కిరాణా షాపు మూర్తి సుధ దంపతులు సోమవారం ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. శ్రీ చిక్కనేశ్వరస్వామి శివలింగానికి పై తొడుగు వెండి కవచం ఒక కేజీ 300 గ్రాముల వెండితో తయారు చేసిన కవచాన్ని భక్తులు తల్లం శెట్టి మూర్తి మరియు తల్లంశెట్టి హనుమంతప్ప కుమారులు వీరు శ్రీ చిక్కనేశ్వరస్వామి దేవాలయం ట్రస్ట్ వారికి ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మృత్యుంజయస్వామి, నాగరాజు, బారికి వన్నూరుస్వామి, ముక్కన్న సమక్షంలో దాతలు స్వామివారి సన్నిధిలో వెండి కవచాన్ని దేవాలయం ట్రస్ట్ వారికి అందజేశారు.

డీఎస్సీ అభ్యర్థులకు ప్రజా వేదికలో స్టడీ మెటీరియల్ పంపిణి

కళ్యాణదుర్గం డిసెంబర్ 17 ప్రభాతవార్త

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రజా వేదిక కార్యాలయంలో సోమవారం డీఎస్సీ అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అందరికంటే ముందుగా నియోజకవర్గ పరిధిలోని డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహించారు. వందరోజుల పాటు నిర్వహించిన ఉచిత కోచింగ్ శిబిరానికి నిష్ణాతులైన ఫ్యాకల్టీలను ఆహ్వానించి శిక్షణ ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కోచింగ్ శిబిరంలో సుమారు వెయ్యి మంది దాకా శిక్షణ తీసుకున్నట్టుగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. శిక్షణ ఇవ్వడంతో పాటు అత్యధిక మార్కులు సాధించి ఎక్కువమంది ఉద్యోగ అవకాశాలు అందుకోవాలని సంకల్పంతో ఎమ్మెల్యే సురేంద్రబాబు డీఎస్సీ స్టడీ మెటీరియల్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ స్టడీ మెటీరియల్ ను సోమవారం ప్రజా వేదిక వద్ద శిక్షణ పొందిన డీఎస్సీ అభ్యర్థులకు మాత్రమే పంపిణీ చేశారు. స్టడీ మెటీరియల్ ఉచితంగా అందుకున్న అభ్యర్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు నాణ్యమైన శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇచ్చిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆకాంక్షల మేరకు డీఎస్సీలో ఉత్తమంగా ఉత్తీర్ణత సాధించి, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి, ఎమ్మెల్యే సురేంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని పేర్కొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సంగప్ప నరసింహచారి, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీఅన్నమ్మదేవికి ప్రత్యేకపూజలు

- ముత్తైదువులకు పసుపు, కుంకుమ పంపిణీ చేసిన రమానందన్ దంపతులు

లేపాక్షి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

శ్రీఅన్నమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న రామానందన్

మండలంలోని చోళసముద్రం గ్రామానికి బెంగుళూరు గ్రామదేవత శ్రీఅన్నమ్మమాతను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా శ్రీచౌడేశ్వరి ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయంలో శ్రీచౌడేశ్వరిమాతకు, శ్రీఅన్నమ్మ దేవతకు భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామానందన్ దంపతులు ముత్తైదువులకు పసుపు, కుంకుమ, గాజులను పంపిణీ చేశారు. అనంతరం రామానందన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీఅన్నమ్మదేవతను చోళసముద్రం గ్రామానికి తీసుకురావడం జరుగుతోందన్నారు. గతంలో కంటే భిన్నంగా ఈ ఏడాది శ్రీచౌడేశ్వరి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి అమ్మవారికి నాలుగు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో కంటే భక్తులు కూడా ఈ ఏడాది అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కరణం రామానందన్ పేర్కొన్నారు.

పిల్లలు, ముసలి వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

రాయదుర్గం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

ఉష్ణోగ్రతలు తగ్గిపోయి చలుల తీవ్రత పెరుగుతుందని కావున పిల్లలు, ముసలి వారు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నిమోనియా లాంటి ప్రాణాంతక వ్యాధులు బారిన పడే అవకాశాలు ఉన్నాయని, ఐదు సంవత్సరాల కన్నా తక్కువ వయసు గల పిల్లలు మరణానికి న్యుమోనియా ఒక కారణం అవుతుందని తగు జాగ్రత్తలు తీసుకోవడంతో వాటి నుండి రక్షణ పొందవచ్చునని మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 6,10వ సచివాలయాల పరిధిలోని చౌడమ్మగుడి ఏరియాలో స్వచ్ఛ రాయదుర్గం, స్వాస్థ్య రాయదుర్గంలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దగ్గు, జలుబు ఎక్కువగా ఉండటం, ఎక్కువుగా శ్వాస తీసుకోవడం, శ్వాస చేసుకునేటప్పుడు చాతి ఎముకలు కనిపించడం, అధిక జ్వరం ఉండటం సాధారణ లక్షణాలతో పాటు ఆహారం, నీరు తీసికోక పోవడం, శ్వాస తీసుకునేటప్పుడు గురక శబ్దం రావడం, అధికంగా నిద్రపోవడంవంటి తీవ్రమైన లక్షణాలు న్యుమోనియాలో ఉండవచ్చుననీ, వీటిని గమనించిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలన్నారు. పిల్లలకు ఆహారం ఇచ్చే ముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, పిల్లల మల విసర్జన తరువాత కూడా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, శరీరమును ఉన్నిదుస్తులతోకల్పి వెచ్చగా ఉంచవలెనని, ఇంటిలో కట్టెలపొయ్యిని వినియోగించినట్లైతే కిటికీలను తెరిచి ఉండాలని, కాచి వడబోచిన నీటిని తీసుకోవాలని, బహిరంగ మల విసర్జన చేయకుండా లెట్రిన్‌లను ఉపయోగించాలని, దోమ కాటుకు గురికాకుండా దోమతెరలు ఉపయోగించాలని, వారానికి ఒకసారి నీటి నిల్వలను శుభ్రం చేసుకోవడం వల్ల దోమ పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శాంతకుమారి, హెల్త్ సెక్రెటరీలు నలని, శోభ, సరోజ, ఈశ్వరమ్మ మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ పార్క్, స్టిచ్చింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయండి...

- ఆర్థికంగా చితికిపోయిన చేనేత మహిళలకు ఉపాధి కల్పించండి
- పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేసిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త

ధర్మవరంలో మహిళాఇండస్ట్రియల్ పార్క్, స్టిచ్చింగ్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటు చేసి.. ఆర్థికంగా చితికిపోయిన చేనేత కుటుంబాల మహిళలకు ఉపాధి కల్పించాలని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు, టీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మతో కలసి విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా పెనుకొండకు వచ్చిన మంత్రి శ్రీనివాస్ ను పరిటాల శ్రీరామ్ కలిసి ధర్మవరం ప్రాంతంలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు వివరించడం జరిగిందన్నారు.

03ATP16_03ATP16.qxd 16-12-2024 PM 11:24 Page 1

పామిడిలో నిలిచిపోయిన ఆక్రమణల తొలగింపు

బడా వ్యాపారుల జోలికెళ్ళని అధికారులు చిరు వ్యాపారులపైనే జులుం - అధికారుల తీరుపై విమర్శల వెల్లువ

ఆక్రమణల తొలగింపు పేరుతో ఒక్కచోటనే కూల్చివేత ఆంతర్యమేమిటో - గ్రామపంచాయతీ ఆక్రమణల తొలగింపు వ్యవహారం జిల్లా కలెక్టర్ ధరికి చేరనుందా..?

పామిడి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఇటీవల పామిడి గ్రామపంచాయతీ అధికారులు పట్టణంలోని బిసిసి, ఎద్దులపల్లి రోడ్లకు ఇరువైపులా ఎంతో ఆర్భాటంగా చేపట్టిన ఆక్రమణల తొలగింపు, డ్రైనేజీ కాలువల వెలికితీత కార్యక్రమం ఉన్నపలంగా నిలిచిపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయారోడ్లకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి డ్రైనేజీ కాలువను వెలికితీస్తూ అభివృద్ధికి పాటుపడుతామంటూ ఆయనే స్వయంగా దగ్గరుండి ఆక్రమణల తొలగింపును పర్యవేక్షించిన విషయం అందరికీ తెలిసిందే. శరవేగంగా ఆక్రమణల తొలగింపు డ్రైనేజీ కాలువల వెలికితీతను చేపట్టిన ఆయన చర్యలను పలువురు ప్రశంస్తున్న తరుణంలో ఇకచోట మెదలుపెట్టి మరోచోట ముగించాల్సిన ఆక్రమణల తొలగింపు డ్రైనేజీ కాలువల వెలికితీత పనులను ఇష్టారాజ్యంగా చేపట్టడం అందునా కేవలం పారెస్టుబంగ్లా వద్ద మాత్రమే గృహాలను షాపులను నేలమట్టం చేయటమపై ప్రశంస్తున్న వారే విమర్శలు గుప్పిస్తుండటం గమనార్హం. ఇదేక్రమంలో అధికారి బడా వ్యాపారుల జోలికెళ్ళకుండా చిరు వ్యాపారులపైనే జులుం ప్రదర్శించారని నష్టపోయిన వారంతా మాపైనే ఎంకీ వివక్ష.. మేము మాత్రమే రోడ్లను ఆక్రమించామా.. విగిలిన వారంతా సచ్చీలులా.. ఆక్రమణల తొలగింపు డ్రైనేజీ కాలువల వెలికితీత పనులను కొనసాగించకుండా ఎందుకు నిలిపివేశారు.. అంటూ మండి పడుతున్నారు. బిసిసి, ఎద్దులపల్లి రోడ్లలో అనేక షాపులు, గృహాలు ఆక్రమణలో ఉన్నాయని మరి వాటిని ఎందుకు కూల్చలేదు కేవలం ఫారెస్టుబంగ్లా మాత్రమే గృహాలను షాపులను ఎందుకు నేలమట్టం చేశారు.. ఎవరి స్వలాభం కోసం అంటూ ప్రశ్నిస్తు న్నారు. ఆమ్రణల తొలగింపు కేవలం ఒకచోటికి మాత్రమే పరిమితం చేయటంలో ఆంతర్య మేమిటో అంతుపట్టని విధంగా త యారైందన్నారు. ప్రభుత్వ అధికా రయంత్రాంగం ప్రజాప్రయోజనాల కోసం ఏదైనా చేయాలి తప్ప కేవలం కొందరి స్వప్రయోజనాలు మెప్పు కోసం తమ అధికారాన్ని వినియోగిం చకూడదు మరి బిసిసి, ఎద్దులపల్లి రోడ్లకు ఇరువైపులా అక్రమణల తొలగింపు డ్రైనేజీ కాలువల వెలికితీతలో ఇష్టారాజ్యంగా వ్యవహరించటంపై అటు మండల పంచాయతీ విస్తరణ అధికారి ఇటు జిల్లా పంచాయతీ అధికారి కానీ స్పందించకపోవటం విడ్డూరంగా మారిందన్నది పలువురి వాధన. ఈవిష యంపై నష్టపోయిన చిరు వ్యాపారులు కొందరు పట్టణ ప్రముఖులు జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు సమాయత్తం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

.ఫారెస్టుబంగ్లా వద్ద గృహాన్ని జేసిబితో కూల్చివేస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో).

గిరిజన ఉపాధ్యాయుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంఓల గిరిజన గురుకుల ఉపాధ్యాయులు గత 31 రోజులుగా చేస్తున్న సమ్మెపై స్పందించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిం చాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడుకి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలు నుంచి 26 జిల్లాల్లో గిరిజన గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యా యులుగా, అధ్యాపకులుగా పని చేస్తున్న 1659 మంది తమ డిమాండ్ల సా ధన కోసం 31 రోజులుగా సమ్మె చేస్తున్నారని, సమ్మె క ఆరణంగా గిరిజన గురుకులాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఔట్ సోర్సింగ్‌లో ఉన్నటు వంటి గిరిజన గురుకుల ఉపాధ్యాయులను కాంట్రాక్టు పద్దతిలోకి మార్చి కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు (సిఆర్‌టి)గా పరిగణించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఆర్‌సి -2022 ప్రకారం జీతాలు అమలు చేయాలని, 2024 మెగా డిఎస్సీ నుంచి వీరు పని చేస్తున్న 1143 పోస్టులను మినహాయించాలనే ప్రధాన సమస్యల పై గిరిజన గురుకుల ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకొని గిరిజన గురుకుల ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరించాలని, ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

నల్లపల్లి విజయ్‌భాస్కర్

ప్రతి ఒక్కరు విజయ్ దివస్ ఔనత్యాన్ని తెలుసుకోవాలి

- కెఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెసి సత్యలత

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు విజయ్ దివస్ ఔనత్యాన్ని తెలుసుకోవాలని కెఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెసి సత్యలత తెలియజేశారు. సోమవారం విజయ్ దివాస్ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం అనంతపురం, యువజన జాగృతి మైనార్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్‌కెఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెసి సత్యలత మాట్లాడుతూ.. 1971 డిసెంబర్ 3న ప్రారంభమైన భారత్-పాకిస్తాన్ మధ్య జరిఇన యుద్ధం డిసెంబర్ 16న భారత్ విజయంతో ముగిసిందన్నారు. పాకిస్తాన్‌సైన్యం భారతదేశంకు లొంగిపోయిందని, ఈ యుద్ధం భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమరులైన సైనికులను స్మరించుకుంటూ విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి రంగయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు రామకృష్ణ, ఫాతిమా, నెహ్రూ యువకేంద్ర సభ్యులు రెడ్యా నా యక్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన వారికి బహుమతిని అందజేస్తున్న దృశ్యం

హెచ్.డి.కుమారస్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి

కేంద్ర మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ న్యూ ఢిల్లీలో కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం కేంద్ర యూనియన్ మినిస్టర్ ఆఫ్ హెవీ ఇండస్ట్రీస్ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇండస్ట్రీస్, ఇతర అంశాలపైన చర్చించి, జిల్లాలో ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎంపిలు కూడా పాల్గొన్నారు.

ఆయుర్వేదిక దుకాణాలపై విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు

అనంతపురం ఓల్డ్ టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త అనంతపురం నగరంలోని ఆయుర్వేదిక మందుల దుకాణాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ శాఖ జిల్లా అధికారి ప్రసాద్ ఆదేశాలతో ఈ తనిఖీలలో విజిలెన్స్ శాఖ డిఎస్పి ఎం. నాగభూషణం, సి ఐ ఎస్. జమాల్ బాష, అగ్రికల్చర్ అధికారి జే. వాసుప్రకాష్, డి సి టి ఓ బి. సురేష్ కుమర్ మరియు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమన్న లు పాల్గొన్నారు.సాయి నగర్ లోని తాహ ఆయుర్వేదిక్ హాస్పిటల్ రామచంద్ర నగర్ లోని అభయ ఆయుర్వేద కేంద్రం లలో తనిఖీలు నిర్వహించగా ఆయుర్వేదిక హాస్పిటల్ నందు ఎటువంటి లైసెన్స్ లేకుండ మెడికల్ షాపును నడుపుచూ, 13 రకాల అల్లోపతీ మందులను అమ్ము తున్నట్లు గుర్తించామని ఇది ఆయుష్ డిపార్ట్మెంట్. నిబంధనలకు విరుద్ధముగా వ్యాపారము చేస్తున్నందు అయుష్ డిపార్టుమెంటు ఉత్తర్వుల మేరకు చట్ట ప్రకారం సదరు షాపు లను మూయించి వేసి, చట్టపరమైనటు వంటి చర్యల నిమిత్తం సంబంధిత బోర్డు ఆఫ్ అయుష్ డిపార్టుమెంటు, కీ రిపోర్ట్ ను పంపామని తెలిపారు. అదే విధముగా అభయ ఆయుర్వేద కేంద్రంలో ఉన్నటువంటి అనుమానాస్పద 3 రకాల మందులను సంబంధిత డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ద్వారా నమూనాలను సేకరించి డ్రగ్ లెబోరేటరీ, విజయవాడ కు పంపామని తెలిపారు. ఎవరైనా లైసెన్స్ లేకుండా మెడికల్ షాపులను నిబంధనలకు విరుద్ధముగా నడిపిన యెడల వారిపై కఠినమైన చర్యలను తీసుకుంటామని విజిలెన్స్ శాఖ అధికారి ప్రసాద్ హెచ్చరించారు.

వివిధ సంఘాల అధ్యక్షులను అభినందించిన పయ్యావుల శ్రీనివాసులు

కూడేరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

అరవకూరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కురుబ వెంకటేష్, డీలర్ కనగానపల్లి విజయకుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ పెద్దన్న, చెరువు ఆయకట్టు సంఘం చైర్మన్ కె.ఈశ్వరయ్య, సభ్యులైన కురుగుంట నాగశేఖర్, కురుబ యల్లప్పలు ఉరవకొండ నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులైన పయ్యావుల శ్రీనివాసులును మర్యాద పూర్వకంగా సోమవారం రోజున కలవడం జరిగింది. ఎన్నికైన వారందరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు, మండల నాయకులు పుట్టా నరేష్, కురుగుంట మలోబలు, గ్రామ టిడిపి నాయకులు అంజి, కావుల నారాయణ, కురుబ శ్రీనివాసులు, బంది సంగప్ప, నరసింహులు, అశోక్, బట్టి పెద్ద సంగప్ప, పూజారి నాగరాజు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆయకట్టు సంఘం నేతలు

ఘనంగా బోనగిరి చిరుహాసీని పుట్టినరోజు వేడుకలు.

బోనగిరి చిరుహాసీని ఆయురారోగ్యాలతో జీవించాలి.

అనంతపురం రూరల్, డిసెంబర్16ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ మాజీ యూత్ కన్వీనర్,కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి,బోనగిరి చిరుహాసీని పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు,బందు మిత్రులు,నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించి బోనగిరి చిరుహాసీని ఆయురారోగ్యాలతో జీవించాలని బోనగిరి కుటుంబ సభ్యులు,పలువురు నాయకులు ఆశీర్వచనాలు అందజేశారు.సోమవారం రాప్తాడు నియోజకవర్గ మాజీ యూత్ కన్వీనర్,కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డిల ముద్దుల కుమారై బోనగిరి చిరుహాసీని పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు,బందు మిత్రుల,నాయకులు వారి నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బోనగిరి చిరుహాసీని పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు,బోనగిరి కుటుంబ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనగిరి చిరుహాసీని పుట్టినరోజు వేడుకలను నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర ంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. బోనగిరి చిరుహాసీని నూరేళ్ళు ఆరోగ్యంగాను ,కుటుంబ సభ్యులతో సంతోషంగా,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.పుట్టిన రోజు సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి దాదాపుగా 500 మంది రోగులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బోనగిరి కుటుంబ సభ్యులు,రూరల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనగిరి చిరుహాసీని పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేస్తున్న దృశ్యం.

ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న దళితుణ్ణి పరామర్శించిన నాయకులు

కూడేరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కూడేరు మండలం కడదరకు ంట గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన సంగప్ప గత వారం రోజుల క్రితం కూడేరు మండల కేంద్రంలో నుండి తన స్వగ్రామమైన కడదరకుంట గ్రామానికి రహదారి పక్కన నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఆటో ఢీ కొనడంతో కాలు విరిగి, తలకు బలమైన గాయాలు కావడంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని సోమవారం రోజున ఆయనను కలిసి పరామర్శించడం జరిగింది. తొందరగా ఆరోగ్యం కుదురుటుపడుతుందని ధైర్యంగా ఉండాలని ఆయనకు మనోధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎంఆర్‌పిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర్యకుమారి, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజినేయులు, ఎంఎస్సీ జిల్లా నాయకులు నిషార్ అహ్మద్ తదితరులున్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న నాయకులు

రైతుల సహకారంతో ఆయకట్టు అభివృద్ధికి కృషి

- శింగనమల ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్యనారాయణ

శింగనమల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

రైతులందరి సహకారంతో శింగనమల ఆయకట్టు అభజవృద్ధికి కృషి చేస్తానని నూతన ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో శింగమల ఆయకట్టు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. తనకు ఆయకట్టు అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ప్రతి రైతుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ రబి సీజన్‌లో ఈ నెల 21వ తేది మంచి రోజు ఉన్నందున తూములు కొద్దిగా కదిలించి 26న పూర్తిగా ఆయకట్టు కింద ఉన్న కాలువలకు తూములు ఎత్తినీటిని విడు దల చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 10 రోజుల సమయం ఉన్నందున రైతులు ఎవరైనా పొలం చదును, పొర కాలువ పూడిక తీత పనులు ఉన్నచో పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరిస్వామి, డైరెక్టర్ చౌడ య్య, చిన్నేపల్లి నరసింహులు, యాదవ రామన్న, మెండెం ఎరిస్వామి, రైతులు సి.వెంకటే ష్, నాగముని, మాసుల్ చంద్రమోహన్, అట్టే రామాంజినేయులు, బండి వెంకట నారాయణ, శివ పురం తిరుపతయ్య, జడేజా, ఆదిరెడ్డి, వెంకటనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ

సభ్యత్వ నమోదు కోసం అర్బన్‌లో కొనసాగుతున్న విరాళాలు

- 50వేలు అందజేసిన 49వ డివిజన్ నాయకులు రామసుబ్బయ్య, సంజీవరాయుడు

- టార్గెట్ చేరుకునే వరకు నాయకులు కష్టపడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

అనంతపురం అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కోసం అనంతపురం అర్బన్ నియోకవర్గంలో విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా 49వ డివిజన్‌కి చెందిన టిడిపి నాయకులు రామసుబ్బయ్య, సంజీవరాయుడు 50వేల విరాళాన్ని అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్‌లకు అందించారు. ఈ ఇద్దరు నాయకుల్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఈ ఇద్దరు నాయకుల్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీకి సానుభూతిపరులుగా ఉండి, ఆర్థిక స్తోమత కారణంగా సభ్యత్వాలు నమోదు చేసుకోలేకపోతున్న వారిని గుర్తించాలన్నారు. ఇలాంటి విరాళాల ద్వారా ఎక్కువ మందికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు. చాలా మంది సభ్యత్వాల నమోదు చేసుకునేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని, నాయకులు వారి దగ్గరికి వెళ్లి ప్రోత్స హించాలన్నారు. కొన్ని డివిజన్లలోసభ్యత్వాల సంఖ్య తక్కువగా ఉందని, మనం అనుకున్న లక్ష్యం చేరుకునే వరకు ప్రతి ఒక్కరూ కష్టపడిన పని చేయా లన్నారు. పంచాయితీల పరిధిలో కూడా ఇంకా సభ్యత్వాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో 4వ క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, డివిజన్ నాయకులు మహేంద్ర, చిరంజీవి, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు అందజేస్తున్న విరాళం

దేశ స్థాయిలో జేఎన్‌టియుఏకు గుర్తింపు రావడం గర్వకారణం

- జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

.ఢిల్లీలోజరగనున్న గణతంత్ర దినోత్సవ పెరెడ్‌కు వరుసగా రెండోసారి జెఎన్‌టియుఏ విద్యార్థికి అవకాశం రావడం జెఎన్‌టియుఏకు గర్వకారణంగా నిలుస్తోందని జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ ఎన్ఎస్ఎస్ యూనిట్‌కి చెందిన ఇసిఇ రెండవ ఏడాది విద్యార్థి వెంకటేష్‌నాయక్ 2025 గణతంత్ర దినోత్సవ పెరేడ్‌కు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు వెంకటేష్‌నాయక్‌ను అభినందించారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పెరెడ్‌కు జేఎన్‌టియుఏ ఎన్ఎస్ఎస్ విద్యార్థి ఎంపిక కావడం రాష్ట్ర యువత ప్రతిభను దేశ స్థాయిలో నిలబెట్టడం కీలకంగా నిలుస్తోందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ సాధించిన ఈ గుర్తింపు సమాజ నిర్మాణంలో యువతకున్న సామర్థ్యానికి చిహ్నంగా నిలుస్తోందని రిజిస్ట్రార్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మమత, జెఎన్‌టియుఏ ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శారద తదితరులు విద్యార్థిని అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తునన జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

రాయదుర్గంలో జనవరి 7న ఏ ఐ వై ఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి...

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపు

అనంతపురం డిసెంబరు 16: (ప్రభాత వార్తా బ్యూరో)

అనంతపురం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో యువజన సమాఖ్య నాయకులు గోడ పత్రాల,కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ... దేశ, రాష్ట్రలోను పాలకుల విధానాల వల్ల దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఘోరంగావిఫలమైందని ఆరోపించారు. దేశంలో అన్ని రంగాల్లో ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయకుండా ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యకు 25 శాతం నిధులు కేటాయిస్తే మన దేశంలో కేవలం 6.5 శాతం కేటాయించి చేతులు దులుపుకుంటున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల వైపు యువతను ప్రొత్సహిస్తుంటే మన దేశంలో యువత కులం, మతం, సనాతన ధర్మం అంటూ తిరోగమనం వైపు నెట్టివేయబడుతున్నారని మండిపడ్డారు. సమాజ మార్పుకోసం జరిగే ప్రజా పోరాటాల్లో యువతరం ముందుండాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకై పగతిశీల యువత నిరంతరం ఉద్యమించాలన్నారు. ఏఐవైఫ్ 20 జిల్లా మహాసభల్లో రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని , ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలనీ అన్నారు. ఎన్నో పోరాట ఫలితంగా సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణ కు వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న దాడులకు ,వివిధ సామాజిక ,ఆర్థిక రాజకీయ, నూతన పరిశ్రమలు నెలకొల్పాలని, కియా పరిశ్రమల్లో 70 శాతం మంది ఉపాధి కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లా యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ 20 వ ఏ ఐ వై ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, ఏఐవైఎఫ్ అనంతపురం నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ బాబు, శ్రీనివాస్, నగర సహాయ కార్యదర్శి రాంబాబు, శర్మన్, లక్ష్మి రంగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక ఇద్దరి హాజరు

నంబులపూలకుంట, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి సోమవారం ప్రభుత్వం వారు ప్రజా సమస్యల ఫిర్యాది పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నది మండలానికి సంబంధించిన ప్రతి అధికారి ఈ కార్యక్రమానికి హాజరైనట్లైతే వివిధ సమస్యల మీద మండల కేంద్ర పరిధిలో ఉండే ప్రజలు సమస్యలు ఫిర్యాదు రూపంలో అడిగి తెలుసుకోవచ్చు. ఇలాంటి అవకాశం ప్రభుత్వం వారు కల్పించిన కానీ ఈరోజు సోమవారం సంబంధిత అధికారులు హాజరు కాకపోవడంతో మండల కేంద్ర పరిధిలో హౌసింగ్ ఇరిగేషన్ ఉపాధి హామీ విద్యుత్తు సంబంధించి ఫిర్యాదు చేయడానికి వచ్చి తిరిగి వెళ్లడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఇన్‌చార్జ్ తహశీల్దారు దేవేందర్‌నాయక్ వెంటనే స్పందించి ప్రతి సోమవారం ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక ప్రతి ఒక్కరూ హాజరై సంబంధించిన అర్జీలు స్వీకరించి సమస్యలకు పరిష్కరించాలని తెలపడం జరిగింది.

ఫిర్యాదులు చేస్తున్న దృశ్యం

విశేష అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలిం గేశ్వరస్వామి సోమవారం విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

తాగుబోతుల వల్ల కళాశాలకు వెళ్లలేకపోతున్నాం

-వీరన్నపల్లి విద్యార్థినిలు

యాడికి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

యండ్లలంలోని వీరన్నపల్లి గ్రామం నుండి యాడికిలోని పాఠశాల, కళాశాలకు వెళ్లాలంటే తాగుబోతుల భయంతో వెళ్లలేకపోతున్నామని విద్యార్థినిలు అధికారుల వద్ద తమ సమస్యను

04ATP16_04ATP16.qxd 16-12-2024 PM 11:12 Page 1

కరువు జిల్లాను సస్య శ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి తపన

- సాగునీటి వనరుల్ని వీలైనంతగా పెంచే ప్రయత్నం చేస్తున్నాం - సాగునీటి సంఘం నూతన సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత - హంద్రీనీవా కాల్వ లైనింగ్ పనులు ఆపాలని సిపిఐ నాయకులు విజ్ఞప్తి - ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే పరిటాలసునీత

రామగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించి, సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రాబు నాయుడు తపన అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అందుకే సాగునీటి పనులు పెంచే విధంగా ఈ ప్రభుత్వం చర్యలుతీసుకు ంటోందని ఆమె అన్నారు. అనంతపురం రూరల్ మండలం పామురాయి చెరువు సాగు నీటి వినియోగ దారుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు, ముఖ్య నాయకులు వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను కలిశారు.

సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఎలాంటి వివరాలు లేకు ండా ఏకగ్రీవంగా ఎన్నికైనం దుకు వారిని అభినందించారు. ఆయకట్టు రైతుల విషయంలో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. చెరువుకు వచ్చిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఏటా చెరువుకు నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

హంద్రనీవా కాల్వ లైనింగ్ పనులు ఆపండి :సిపిఐ నేతల విజ్ఞప్తి : హంద్రీనీవా కాల్వకు లైనింగ్ పనులు చేయాలన్న ప్రతి పాదనను ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జునతోపాటు ఇతర నాయకులు వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతను కలిసి వినతి పత్రం అందజేశారు. వరుస కరవులతో అల్లాడుతు న్న అనంతపురం జిల్లా ప్రజ లకు హంద్రీనీవా ఒక వరంగా మారిందని, మరీ ముఖ్యంగా గత పదేళ్లుగా రాప్తాడు నియో జకవర్గ రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతు ందన్నారు. అనేకచెరువులకు నీ రు అందడమే కాకుండా దాదా పు 75 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు కాల్వను వెడల్పు చేసి ఎక్కువ నీరు అందించాల్సి ఉందన్నారు. కానీ అలా కాకుండా కాలవ రెండవ దశ అయిన జీడిపల్లి నుంచి లైనింగ్ పనులు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. దీని వలన జిల్లాలో చాలా ప్రాం తాలకు అన్యాయం జరుగుతుందని, మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజ కవర్గానికి ఎక్కువ నష్టం జరుగుతుందని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లా రు. దీనిపై ఆమె మాట్లాడుతూ.. జిల్లా రైతులకు మేలు చేసే విధంగానే ప్రభుత్వ నిర్ణయం ఉంటుందన్నారు. వీలైనంత ఎక్కువ నీరు జిల్లాకు అందిం చాలని ముఖ్య మంత్రి భావిస్తున్నా రని, మీరు చెప్పిన అన్ని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా నని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్),డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత అధికారులకు సూచించారు.సోమవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారథి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఎస్ డి సి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో దాదాపు 210 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలని, అర్జీదారుడు సంతృప్తి వ్యక్తం చేయడం ప్రధానమేనని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే పరిపాలనా పరమైన అంశాలకు సంబంధించి ఆయా శాఖల లక్ష్య సాధనలో భాగంగా క్రింది స్థాయి ఉద్యోగులు వారి పని తీరును మెరుగు పరుచుకునే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలకు జవాబు దారీగా ఉంటూ వారి సమస్యలనుపరిష్కరించా లన్నారు. ముఖ్యంగా సమస్య పరిష్కారం కాలేదని సరైన పరిష్కారం చూపించలేదనో అర్జీదారుల నుంచి ఫిర్యాదులు రాకూడదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. చాలా సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందని, ఈ విషయం తెలియక చాలామంది జిల్లా కేంద్రానికి వస్తున్నారని, అందువల్ల దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ విజయకుమార్, వ్యవసాయ శాఖ అధికారి వై.వి.సుబ్బారావు, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

హత్యకు దారితీసిన అక్రమ సంబంధం

-హత్య కేసు వివరాలు వెల్లడించిన డిఎస్‌పి విజయ్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:

ఈ నెల 12వ తేదీకి ముందు మైలేపల్లి విజయ కుమార్ ఫాం హౌస్ నందు నల్లమాడ గ్రామానికి చెందిన పెద్ద పెద్దన్న కుమారుడు బశెట్టి రాజశే ఖర్(49) హత్య వెనుక అక్రమ సంబంధమే కారణమని పుట్టపర్తి డిఎస్‌పి బి.విజయ్‌కుమార్ వెల్లడించారు.

ఈ మేరకు మండల కేంద్రమైన కొత్తచెరువులోని పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పితో పాటు సిఐ ఇందిరలు హత్యకేసు వివరాలను వెల్లడించారు. వృత్తి రిత్య ఎలెక్రికల్ వర్క్స్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న మృతుడు గాండ్ల బశెట్టి రాజశేఖర్, భార్య స్వర్ణ కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తచెరువు అప్‌గ్రేడ్ పోలీసు స్టేషన్‌నందు క్రైం నెంబర్ 149/2024 అండర్ సెక్షన్ 103 (1), ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్‌యాక్ట్‌గా కేసు నమోదు అయ్యిందన్నారు. ఈ విషయమై పోలీసు చేపట్టిన విచారణ చేపట్టగా, వెంకటగిరి పాల్యంకు చెందిన రాధిక హోటల్ నడుపుతుండగ, అదే ప్రాంతంలో కరెంటు పనులు చేపిస్తున్న మృతుడు రాజశేఖర్ కూలీల అల్పాహారం, బోజనాల కోసం అని తరుచూ వస్తూ పోతూ రాధికతో పరిచయం ఏర్పడిందన్నారు. దీంతో రాధిక భర్తకు తెలియకుండా ఒకరికొకరు ఫోన్లో మాట్లాడుకుంటూ, అది కాస్త అక్రమ సంబంధంకు దారితీసిందని, ఇది తెలిసిన రాధిక భర్త రవీంద్ర రెడ్డి, రాధిక తమ్ముడు సాయినాథ్‌రెడ్డి (కానిస్టేబుల్) ఇద్దరు రాజశేఖర్‌ను దండించా రన్నా రు. అయిన కూడా రాజశేఖర్ రాధికతో అక్రమ సంబంధం కొనసాగిస్తు ండగా, అందుకు రవీంద్ర రెడ్డి అతని బామ్మర్ది సాయినాథ్ రెడ్డి, రవీంద్ర రెడ్డి బంధువు అయిన అనిల్ కుమార్ రెడ్డి (సోమందేపల్లి), అనిల్ కుమార్ రెడ్డి స్నేహితులు అయిన హనుమంతప్పగారి వెంకటేష్, తలారి నరేష్ అందరు కలిసి రాజశేఖర్‌ను ఎన్నిసా ర్లు హెచ్చిరించినా రాధికతో అక్రమ సంబంధం కొనసాగి స్తూ ఉన్నందున రాధిక భర్త రవీంద్ర రెడ్డి, బావమరిది సాయినాథ్‌రెడ్డి, బంధువు అనిల్ కుమార్ రెడ్డి, అతని స్నేహితులు సోమందేపల్లికి చెందిన వెంక టేష్, నరేష్ లతో కలిసి పథకము రచించి సదరు రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి చంపాలని నిర్ణ హించుకున్నారన్నారు. ముందే వేసుకున్న పథకం ప్రకా రం 11.12. 2024వ తేదీన సాయినాథ్ రెడ్డి కారు షిఫ్ట్ డిజైర్ బియరి ంగ్ నెంబర్ ఎపి39డివి4049లో మైలేపల్లి విజయ కుమా ర్ ఫాం హౌస్ నందు ఒక ఇంటిలో ఉన్న రాజశేఖర్‌ను రాడ్ మరియ కట్టెల తో తలపైన, కాళ్ళపైన, చేతులపైన కొట్టి అక్కడ నుండి అమిదాల కుంట, వెంకటంపల్లి, సికేపల్లి మీదుగా గుట్టూరుకి చేరి అక్కడ నుండి వెంకటగిరి పాలెంనకు తీసుకొని పోయి అక్కడ ముద్దాయి రాధికతో చెప్పుతో కొట్టించి అక్కడ నుండి కొట్టుకుం టూ వచ్చి మరల మైలేపల్లి ఫాం హౌస్ నందు పడవేసి వెళ్ళిపోయి నట్లు తెలిపారు. అంతట ముద్దాయిలు కొట్టిన దెబ్బలకు తీవ్ర రక్త గాయాల వలన మృతుడు రాజశేఖర్ చనిపోవడం జరిగిందన్నారు. ఈ హత్య కేసులో ము ద్దాయిలను చాకచక్య ంగా పట్టుకోవడంలో బాగా పని చేసిన పుట్టపర్తి డిఎస్ పి విజయ్ కుమార్, కొత్తచెరువు ఇన్స్పెక్టర్ ఎం.పి. ఇందిర, వారి సిబ్బందిని జిల్లా ఎస్‌పి వి.రత్న ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి విజయ్‌కుమార్, సిఐ ఇందిరలు

ఘనంగా జిల్లా కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు

- రెవెన్యూ భవనంలో కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

కలెక్టర్‌కు కేక్ తినిపిస్తున్న జాయింట్ కలెక్టర్

. జిల్లా కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి లబ్దిదారులకు న్యాయం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా అధికారులు ఘనంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు కలెక్టర్‌తో కేక్ కట్ చేయించారు. అనంతరం కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ కేక్ తినిపించారు. జిల్లా అధికారుల సంఘం తరుపున డిఆర్ఓ మలోల, డిప్యూటి కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, ఏపిఎస్‌పిడ సిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, జిల్లా అధికారుల తరుపున జాయింట్ కలెక్టర్ శాలువా కప్పి మొక్కను కలెక్టర్‌కు అందచేశారు. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేశారని, ఇటీవల జిల్లా కలెక్టర్ రెండవ కుమారుడు జన్మించారని ఈ రోజు జన్మదినం పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా అధికారులు తెలియచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేను జన్మదిన వేడుకలను ఎప్పుడూ జరుపుకొనని కానీ మీ అందరి ఆధ్వర్యంలో ఇలా జరుపుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. జిల్లా అభివృద్ధికి, సంక్షేమానికి అధికారులంతా కృషి చేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్‌డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ జెడి ప్రతాప్‌సూర్య నారాయణరెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీంబాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డిసిఓ అరుణకుమారి, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

.తెలుగు స్కూల్ అసిస్టెంట్ జూటూరు తులసిదాసు రచించిన కాకులు దూరని కారడవి కథా పుస్తకాన్ని సోమవా రం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, ఆఓఓ ఎం.ప్రసాద్‌బాబు ఆవిష్కరించారు. ఈ కథ పుస్తకాన్ని అందరూ ఆకర్షనీయంగా, పిల్లల మనసుకు హత్తుకునే విధంగా సరళమైనటు వంటి భాషలో ఉందని, కథలకు అనుగుణంగా ఛాయా చిత్రాలను చిత్రించారని, బాల్యంలో నీతి బోధకమైన కథలు విద్యార్థుల జీవవి తానికి పూల బాటలు వేస్తాయని, ఇందులో ఉన్న ప్రతి కథ ప్రేరణ కలిగించి చదువు పట్ల ఆసక్తిని పెంపొంది స్తాయని, కథల ద్వారా సామాజిక స్పృహ కలిగినటువంటి అనేక అంశాలు కథా రచయిత వస్తువుగా స్వీకరిం చడం శుభ పరిణామం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రచయిత, తెలుగు ఉపాధ్యాయులు జూటూరు తులసీదాస్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ గ్రంథం శ్రీనివాసులు, ఎస్ఎల్ టిఏ జిల్లా అధ్యక్షులు ఆదిశేషయ్య, గుంపు ఆది మూర్తి, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, డీఈఓ ఎం.ప్రసాద్‌బాబు

దిక్కులేని యంత్రాంగం..దిక్కుతోచని జనం..!

ః సేవల్లో ఎనలేని జాప్యం..అధికారులకు పట్టని వైనం - ః పలుకుబడి ఉంటేనే పలుకుతున్నారంటున్న ప్రజలు.

పరిష్కారవేదికలో కనిపించని అధికారులు

తహసీల్దార్ కార్యాలయంలో కనిపించని అధికారులు

అధికారుల తీరుపై చర్చించుకుంటున్న జనం

కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న ప్రజలు

యాడికి(తాడిపత్రి), డిసెంబరు 16, ప్రభాతవార్తః గ్రామీణుల చెంతకు సచివాలయాలు వచ్చినా జనానికి సతాయింపులు తప్పడం లేదు. ఏ విభాగా నికి చెందిన సేవలు పొందాలన్నా సచివాలయాలున్నప్పటికీ మండల కేంద్రం లోని ఆయా కార్యాలయాల వద్దకే జనం తిరగాల్సి వస్తోంది. వివిధ రకాల ధృవపత్రాల కోసం, వివిధ విభాగాల అధికారుల కోసం సోమవారం యాడికి తహసీల్దార్ కార్యాలయం వద్దకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. రెండు రోజులు వరుస సెలవులు రావడంతో సోమవారం తమ సమస్యల పరి ష్కారం కోసం ప్రజాసమస్యల పరిష్కారవేదికకు ప్రజలు హాజరయ్యారు. అయితే వీరిని వెక్కిరిస్తూ తహసీల్దార్ కార్యాలయం దర్శనమిచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారవేదికలోనూ, తహసీల్దార్ కార్యాలయంలోనూ అధికా రులు అందుబాటులో లేకపోవడంతో జనం గంటల తరబడి వేచిచూ డాల్సివ చ్చింది. భూ సమస్యలతో పాటు వివిధ రకాల రెవెన్యూ సమస్యలు, ధృవపత్ రాల మంజూరు కోసం కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోందని జనం గగ్గోలు పెడుతున్నారు. అధికార చక్రంలో ఏ అధికారి అందుబాటులో లేకపోయినా పనులు ముందుకు సాగడం లేదని, గట్టిగా ప్రశ్నిస్తే రెవెన్యూ సదస్సులకు వెళుతు న్నామని సాకులు చెబుతున్నారని, సోమవారమైనా సమస్యలు పరిష్కార మవుతాయని వస్తే అధికారులే అందుబాటులో లేకుండా పోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక సమ స్యలను సాకుగా చూపుతూ భూ సమ స్యల పరిష్కా ానికి నెలల తరబడి తిప్పుకుం టున్నారని, రెవెన్యూ అధికారులు తమ నిర్లక్ష్యంతో సమస్యల పరిష్కార పరిమితి దాటిన తర్వాత కూడా పట్టించుకోకుండా తిరిగి మరోసారి దరఖాస్తు చేసుకోమని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధిత రైతులు, సామాన్య జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు అది, కారులు, సిబ్బందికి సమర్పించుకుంటే తప్ప సమ స్యలు పరిష్కారానికి నోచు కోవడంలేదని కొందరు బాధితులు ఆరోపిస్తు న్నారు. యాడికి తహసీల్దార్ కార్యాలయ పరిస్థితిని ఆర్డీవో శ్రీనివాసులు దృష్టికి తీసుకొనిపోగా స్పందనే లేకపోవడం గమనార్హం.

సార్లు ఎప్పుడొస్తారో తెలియక ఎదురుచూపులు

ఎన్‌హెచ్-544డి పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

జిల్లాలో ఎన్‌హెచ్-544డి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఎన్‌హెచ్-544డి, తదితర ప్రాజెక్టులపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్-544డి, ఇతర జాతీయ రహదారుల పనుల పూర్తిపై అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని గడువులోపు ఆయా రహదారుల పనులను పూర్తి చేయాలన్నారు. ఎన్‌హెచ్-544డిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ఆసక్తి పెట్టారని, పనులను పూర్తి చేయడంపై చాలా సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. నిరంతరం మానిటర్ చేయాలన్నారు. పనులు వేగవం తంగా చేపట్టాల న్నారు. అవసరమైన చోట తహశీల్దార్లు, విఆర్ఒలను అదన ంగా ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారికి సంబంధించి కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎక్కడా చిన్న సమస్య కూడా వదలిపెట్టకుండా పరిష్కరించేందుకు చర యలు తీసుకోవాలన్నారు. భూసే కరణ కేటాయి ంపు, పరిహారం పంపిణీ, బ్రిడ్జిల నిర్మాణం, తదితర రకాల సమస్యలపై దృష్టి పెట్టాలని పనులను త్వ రితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవా లని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ శివ్‌నా రాయ ణ్‌శర్మ, డిఆర్ఒ ఏ. మలో ల, ఆర్డీఒలు కేశవనా యుడు, వసంతబాబు, కలెక్టరే ట్ ఈ సెక్షన్ సూపరింట ెండెం ట్ రియాజుద్దీన్, నేషనల్ హైవే పిడి తరుణ్‌కుమార్, మేనేజర్ టెక్నికల్ మురళీ కృష్ణ, పవర్‌గ్రిడ్ మేనేజర్ చంద్రమౌళి, కడప ఎన్‌హెచ్ డిఒ నాగరాజు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

ఖాళీ డాక్టర్ పోస్టుల భర్తీకి అధికారులకు విన్నపం

వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ కాలవ - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో చరవాణిలో సంప్రదింపులు - సంక్రాంతిలోపు కొత్త డాక్టర్స్‌ను వేస్తామని హామీ

రాయదుర్గం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

రాయదుర్గం ఏరియాలో ఆసుపత్రిలో ఖాళీ గా ఉన్న డాక్టర్ పోస్టుల భర్తీపై స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మంగళవారం బంధిత అధికారులతో తన నివాసంలో చర్చించారు. రోగులకు మెరు గైన వైద్య సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. వైద్యుల కొరత తీవ్రంగా ఉన్నందున సమస్య తలెత్తుతోందని ఎమ్మెల్యేకి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్సి జ్ఞానసుధ వివరించారు.

ఆసుపత్రి సలహా మండలి నియామకం ప్రక్రియ త్వరగా పూర్తి చేయటానికి వీలుగా సభ్యుల పేర్లను సిఫార్సు చేయాల్సి ఉందని ఆమె ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ ఖాళీల భర్తీ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో చరవాణి ద్వారా చర్చించా రు. అలాగే ఆసుపత్రి కమిటి ఏర్పాటుకు సభ్యుల జాబితా త్వరగా పంపుతామని వివరి ంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షుడు రా జు, సీఐ జయనాయక్, ఆసుపత్రి సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

సైనిక సంక్షేమ సాయుధ దళాల పతాక నిధికి రూ.లక్ష విరాళం

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో పిజిఆర్ఎస్ మీకోసంలో 1971 ఇండో-పాక్ యుద్ధ విజయ్‌దివస్ సందర్భంగా సోమవారం సైనిక సంక్షేమ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల విరాళాన్ని అందించిన రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు, ఉద్యోగుల సంఘం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా విరాళపు డిడిని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్పకు జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ అందచేశారు. సాయుధ దళాల పతాక నిధికి ఒక్కొక్కరు 5 వేల రూపాయల చొప్పున వ్యక్తిగత విరాళాన్ని అందించిన జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, డిసిఓ అరుణ, ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి, సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని వారి విరాళాన్ని బ్యాంకు చెక్కులు, డిడిల రూపంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, అనంతపురం వారి పేరు మీద తీసి అందించి 80(జి) కింద ఆదాయపన్ను మినహాయింపు పొందవచ్చని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి శివ్‌నారాయణ్‌శర్మ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ మలోల, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, విద్యుత్‌శాఖ ఎస్ఇ సంపత్ కుమార్, జెడిఏ ఉమామహేశ్వరమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు చెక్కు అందచేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన కల్లుమడి ఆయకట్టు సంఘం సభ్యులు

శింగనమల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన తాగునీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎంపికైన కల్లు మడి ఆయకట్టు సంఘం సభ్యులు సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని కలిసి కృతజ్ఞతలు తెలియ జేశారు. కలిసిన వారిలో అనంతపురం తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయితీ రాజ్‌ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి, ఆధ్వర్యంలో ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ దర్శి వేణుగోపాల్, డేగల శ్రీనివాసులు, కురుబ ఓబుళపతి, దర్శి శ్రీనివాసులు, బాలరెడ్డి, గొల్ల భాస్కర్ వడ్డే రామాంజినేయులు, నాగేంద్ర తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి శాలువా కప్పి, బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. రాయకట్టుకు ఎంపికైన సభ్య లందరూ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు చిట్టినాయుడు, శశిధర్‌నాయుడు, బి.మల్లికార్జున, కురుబ మల్లికార్జున, ఓబులేసు, లక్ష్మయ్య, డేగల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కల్లుమడి ఆయకట్టుసంఘం సభ్యులు

టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అంతర్ డిగ్రీ కళాశాల క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్కే యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో అంతర్ డిగ్రీ కళాశాల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఘ